ప్రకాశం బ్యారేజ్‌కి పెరుగుతున్న వరద

విశాలాంధ్ర-తాడేపల్లి: ప్రకాశం బ్యారేజ్‌కి వరద ఉధృతి పెరుగుతుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొరలుతున్నాయి. మున్నేరు, బుడమేరు, పాలేరు నుంచి కృష్ణా నదికు వరద నీరు చేరుతుంది. అధికారులు బ్యారేజ్ 70 గేట్లు ఒక్క అడుగు మేర ఎత్తి 51,940 క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. నది తీర దిగువ ప్రాంతంలో నివసించే వారిని రెవిన్యూ అధికారులు అప్రమత్తం చేశారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

విశాలాంధ్ర-తాడేపల్లి: స్థానిక తాడేపల్లి మండలం చిర్రావూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్లలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ హనుమంతరావు, సాక్ డైరెక్టర్ సాయి విజయ్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, సీఈఏ ప్రో.ఇంచార్జ్ డాక్టర్ గోపికృష్ణ, సీఈఏ వలంటీర్లు పాల్గొన్నారు. సీఈఏ కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు సమన్వయకర్తగా వ్యవహరించారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావులు కార్యక్రమం నిర్వహించిన వారిని అభినందించారు.

వలంటీర్‌కు రూ.25 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి పట్టణం 14వ సచివాలయ పరిధిలోని సీతానగరంలో వలంటీర్‌గా పనిచేస్తున్న పఠాన్ షాహిదా ఖతున్ క్యాన్సర్‌తో బాధపడుతుంది. వైద్యం నిమిత్తం చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన వారు వైద్యం కోసం ఇప్పటికే ఎంతో ఖర్చుపెట్టరాని వారి ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే వెంటనే స్పందించి రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులు పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు చేతుల మీదుగా అందజేసారు. తన కుమార్తె పరిస్థితిని తెలుసుకొని అండగా నిలిచిన ఎమ్మెల్యే ఆర్కేకు ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు, పట్టణ ఎస్టీ సెల్ కన్వీనర్ బాలసాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ప్రగడ కోటయ్య

విశాలాంధ్ర-మంగళగిరి: చేనేత ముద్దుబిడ్డ ప్రగడ కోటయ్య 108వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ బుధవారం పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ చేనేతల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు ప్రగడ కోటయ్య అని అన్నారు. ఒక చేనేతలకే కాదు అన్ని వర్గాలు వారిని కూడా చేరదీసి వారందరికీ కూడా న్యాయం చేయాలని సంకల్పంతో తిరిగిన వ్యక్తి ప్రగడ కోటయ్య అన్నారు. సంఘం అధ్యక్షులు చింతగింది కనకయ్య, పిల్లలమర్రి నాగేశ్వరరావు, దామర్ల కుబేర స్వామి, అంజి, రవీంద్ర, రామనాథం, పూర్ణ, సందుపట్ల భూపతి, తిరువీధుల కిరణ్, పిల్లలమర్రి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు: విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని యూఈఏసీ(యూనివర్సిటీ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో బుధవారం యూనివర్సిటీ దత్తగ్రామమైన శలపాడు గ్రామంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గుంటూరులోని డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యుల బృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు కంటి పరీక్షలను నిర్వహించారు. ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, శలపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వరద బాధితులకు నారా లోకేష్ అండ

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి రత్నాల చెరువులో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇళ్ళలోకి నీరు చేరి అవస్థలు పడుతున్న ప్రజలను సామాజిక మాధ్యమాల ద్వారా గుర్తించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించి వారిని బుధవారం అన్ని విధాలుగా ఆదుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరిస్తానన్న భరోసాను నారా లోకేష్ కల్పిస్తున్నారు.

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక రామన్నపేటలోని జన చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఆధ్వర్యంలో 'గ్రామాల ప్రజలు-పంచాయతీల సమస్యలు'పై రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి విజయ్ కుమార్, సామాజిక ఉద్యమ నేత ఎస్.బ్రహ్మయ్య, బీసీ బహుజన మహాసభ అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, సర్పంచ్ సంఘ నేతలు టి కృష్ణమోహన్, కల్లూరి శ్రీనివాసరావు, అప్పిరెడ్డి, వివిధ గ్రామాల నుంచి గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రూ.60లక్షలతో సీసీ రోడ్లు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గుంటూరు తూర్పులో అభివృద్ధి కార్యక్రమాలు నిమిత్తం తూర్పు వైసీపీ మహిళా నేత నూరి ఫాతిమాతో కలిసి ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా రూ.60లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని ఆనంద్‌పేట 2, 3 లైన్లలో సుమారు రూ.60లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు శంఖు స్థాపన చేశారు. అలాగే కోటి రూపాయల వ్యయంతో ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. 11వార్డు కార్పొరేటరు అబిద్ బాషా, ఇతర వార్డు కార్పొరేటర్లు రామనబోయిన అజయ్ యాదవ్, సంకూరి శ్రీనివాసరావు, వేమూరి జ్యోతి, ఫర్హాన్, ఏఈ కోటేశ్వరరావు, వైసీపీ నేతలు రహేముద్దీన్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో జరుగుతున్న ఇంటింటికి ఓటరు కార్డు వెరిఫికేషన్‌లో రాజకీయపార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొని ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించటంలో అధికారులకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి కోరారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 లో భాగంగా ఓటరు కార్డుల డోర్ టూ డోర్ వెరిఫికేషన్ సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితాలో డోర్ నెంబర్లు జీరో, ఒకే ఇంటి నెంబరు పై ఎక్కువ ఓటరు కార్డులు ఉన్న ఇళ్ళను పరిశీలించి సంబంధిత ఓటరు కార్డు దారులతో ప్రస్తుతం ఉన్న ఇంటినెంబరు మార్పుకోసం దరఖాస్తులు తీసుకోవటం జరుగుతుందని, ఒకే ఇంటిలో ఉన్న వారందరినీ ఒకే పోలింగ్ బూత్ లో ఉండేలా వివరాలు సేకరించటం జరుగుతుందన్నారు. బీఎల్వోలతో పాటు రాజకీయపార్టీల బీఎల్ఏలను సమన్వం చేసుకుంటూ డోర్ టూ డోర్ వెరిఫికేషన్‌లో పాల్గొనేలా ఈఆర్వోలు, ఏఈఆర్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టూ డోర్ ఓటరు జాబితా వెరిఫికేషన్లలో వాలంటీర్లు పాల్గొనకుండా నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించటం జరిగిందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పూడిక తీసిన అవుట్ ఫాల్ డ్రైన్స్‌లో ఎక్కడైనా నీరు నిలిస్తే మరలా తీయించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం కమిషనర్ రామిరెడ్డితోట, కొత్తపేట, గుంటూరువారితోటలోని పలు ప్రాంతాల్లో అవుట్ ఫాల్ డ్రైన్ ని పరిశీలించి ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులకు తీసుకోవల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పూడికతీత పనులకు వర్షాకాలానికి ముందే అనుమతులు మంజూరు చేశామని, ఎక్కడైనా పూడికతీత పనులు పెండింగ్ ఉంటే యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న నేపథ్యంలో అధికారులు, నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు సంబంధిత సచివాలయం కార్యదర్శులతో తమకు కేటాయించిన ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించాలన్నారు. నగర ప్రజలు కూడా స్థానికంగా ఎక్కడైనా సమస్యలు ఎదురైతే నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 0863-2345103 నంబర్‌కి కాల్ చేయవచ్చని తెలిపారు. పర్యటనలో ఈ.ఈ. కోటేశ్వరరావు, డి.ఈ.ఈ. శ్రీనివాసరెడ్డి, ఏ.ఈ. సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలవి దిగజారుడు రాజకీయాలు

విశాలాంధ్ర-గుంటూరు: రాష్ట్రంలో జరుగుతున్న అరాచక, అవినీతి పాలనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో వైసీపీ నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగుతూ రోజురోజుకీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ విమర్శించారు. వైసీపీ నేతలకు సంస్కారాన్ని ప్రసాదించమంటూ బుధవారం స్థానిక శ్రీనివాసరావుతోటలోని స్వతంత్ర సమరయోధులు కన్నెగంటి హనుమంతు విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, సయ్యద్ షర్ఫుద్దీన్, బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, సోమి ఉదయ్, కొలసాని బాలకృష్ణ, శెట్టి శ్రీను, గడ్డం రోశయ్య, నండూరి స్వామి, తాడికొండ శ్రీను, వడ్డె సుబ్బారావు, బాలాజీ, ఫణి, మారాసు అన్వేష్, పి.రమేష్, కాశీ, మల్లి, అలా కాసులు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి బిల్డర్లు ముందుకు రావాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరాభివృద్ధికి బిల్డర్లు ముందుకు రావాలని, నిర్దేశిత పన్నులు సకాలంలో చెల్లించి సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. బుధవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో కమిషనర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత బిల్డర్స్ సమస్యలు, నగరపాలక సంస్థ తరుపున అందించాల్సిన సహకారంపై అడిగి తెలుసుకొని మాట్లాడుతూ భవన నిర్మాణ ప్లాన్ కోసం దరఖాస్తు చేసే సమయంలోనే నిబంధనల మేరకు పన్నులు చెల్లించడం, ప్లాన్ ప్రకారం నిర్మాణం చేపట్టడం చేయాలన్నారు. అదనపు కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఏసిపిలు, క్రెడాయ్ ప్రతినిధులు శివారెడ్డి, రాము, నరేడ్కో క్యాపిటల్ జోన్ ప్రతినిధులు నాగ వంశీ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

తెనాలి డివిజన్‌లో భారీ వర్షాలు

విశాలాంధ్ర-తెనాలి: తెనాలి డివిజన్‌లో బుధవారం భారీ వర్షాలు కురిశాయి. డివిజన్‌లో అత్యధికంగా కొల్లిపరలో 80.2 మిల్లీ మీటర్ల వర్షపాత నమోదు కాగా అత్యల్పంగా కాకుమానులో 23.6 మిల్లీమీటర్లు నమోదైంది. చేబ్రోలులో 45.4, దుగ్గిరాల 50.8, మంగళగిరి 47.2, పొన్నూరు 32.8, తాడేపల్లి 49.6, తెనాలి 25.2 మిల్లీమీటర్లు నమోదుకాగా మొత్తం 354.8 మిమీటర్లు వర్ష నమోదైనదని డివిజనల్ డిప్యూటీ యస్ఓ తెలిపారు.

రెండోరోజూ ఎన్‌సీఆర్ కాంప్లెక్స్ తరగతులు

విశాలాంధ్ర-తెనాలి: ఎన్సీఆర్ కాంప్లెక్స్ ట్రైనింగ్ తరగతులు రెండో రోజు జరిగిందని కాంప్లెక్స్ ప్రధాన ఉపా ధ్యాయుడు మహమ్మద్ బషీర్ అహ్మద్ బుధవారం తెలిపారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు బోధన పద్ధతులను చర్చించామన్నారు. సోషల్‌కు సంబంధించి అంగలకుదురు, హిందీ కఠెవరం, ఇంగ్లీష్ కె.యస్.యం హైస్కూలు, ఫిజిక్స్ బాయిస్ హైస్కూలులో నిర్వ హించినట్లు చెప్పారు. మారీస్‌పేట ప్రతినెలా రెండు రోజులు జరుగనున్న కాంప్లెక్స్ ట్రైనింగ్ తరగతులు ఉపాధ్యాయులందరూ సద్వినియోగం చేసు కుంటూ మెరుగైన విద్యాభ్యాసన కొనసాగించాలని కాంప్లెక్స్ హెచ్ఎం మహమ్మద్ బషీర్ అహ్మద్ సూచించారు.

జగనన్న కాలనీలోకి వరద నీరు

విశాలాంధ్ర-తాడికొండ: వాయుగుండం ప్రభావంతో బడేపురం జగనన్న కాలనీలోకి బుధవారం భారీగా వరద నీరు చేరింది. రహదారులు మూసుకుపోయాయి. ఇళ్లల్లోకి వరద నీరు వచ్చే ప్రమాదం ఉండటంతో పంచాయతీ అధికారులు స్పందించారు. ప్రొక్లెయిన్‌తో కాలువలకు గండి కొట్టి వరద నీరు పోయేటట్లు చేశారు. కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. 60.4 వర్షపాతం నమోదైంది.

సంక్షేమ స్థాపనలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-అమరావతి: సంక్షేమ స్థాపనలో సీఎం జగన్ విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం మునగోడులో బుధవారం జగనన్న సురక్ష క్యాంప్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జగనన్న సురక్ష క్యాంప్‌లో 421 సమస్యలు అధికారుల దృష్టికి రాగా.. వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇంటి ముందుకే వచ్చి అందిం చడతో పాటు వాటిలో సమస్యలను పరిష్కరిం చేందుకు అధికార యంత్రాంగం సైతం లబ్ధిదారుల ఇళ్లకు వస్తోందన్నారు. అందుకే జగనన్న సురక్ష విజయవంతంగా నడుస్తోందన్నారు. సమస్యలు తీరిన వారి కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. మునగోడును మోడరన్ విలేజ్‌గా తీర్చదిద్ది దేశానికే ఆదర్శంగా మారుస్తానన్నారు. ఎంపీపీ హనుమంతరావు, ఎంపీడీఓ పి.మాధురి, సాంబిరెడ్డి, బి.హనుమంతరావు, జాలయ్య పాల్గొన్నారు.

అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం

విశాలాంధ్ర-మంగళగిరి: చినకాకానిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బుధవారం ఎన్నారై వద్ద నుంచి వెళ్లే మురుగు కాలువ గ్రామంలోని వంతెన వద్ద తెగి మురుగునీరు గుంటూరు ఛానల్లోకి వెళుతుంది. అయితే గతంలో గ్రామ ప్రజలు మురుగు కాలువ గట్టు దెబ్బ తిన్నదని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో నేడు భారీ వర్షాలకు మురికి కాలువ గట్టు తెగి ఈ పరిస్థితివచ్చిందని, అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని విమర్శిస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బెల్లంకొండ: స్థానిక మండల కేంద్రంలోని ఎంపిపి ఉర్దూ స్కూల్ నందు బుధవారం ఆయుష్ వైద్యాధికారి ఆర్ శ్రీనివాస్ వైద్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల జలుబు, దగ్గు, జ్వరాలు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు మొదలగు వ్యాధులు వస్తాయని వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థులకు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు నగేష్, అబ్దుల్లా, గ్రామ పెద్దలుపాల్గొన్నారు. ఆయుష్ సిబ్బంది యోగా టీచర్లు కోటేశ్వరమ్మ, హనుమంతరావు నాయక్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు వారిచేత యోగ చేయించినట్లు ఆయన తెలిపారు.

ఏపీశాక్స్ కార్యాలయంలో సమీక్ష

విశాలాంధ్ర-తాడేపల్లి: రాష్ట్రంలో ఎయిడ్స్ రోగులకు ఎక్కడా మందుల కొరత రానివ్వొద్దని, మూడు నెలల ముందుగానే ఇండెంట్లు పెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ(ఏపీశాక్స్) ప్రాజెక్టు డైరెక్టర్ కె.నివాస్ ఆదేశించారు. చివరి నిమిషంలో మందుల్లేవనే సాకులు చెప్పొద్దని స్పష్టం చేశారు. అత్యవసరమైనప్పుడు స్థానికంగానే మందుల్ని కొనుగోలు చేసుకోవాలన్నారు. జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో బ్లడ్ బ్యాంకులు, అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో(సీహెచ్‌సీలు) బ్లడ్ స్టోరేజ్ యూనిట్లు అందుబాటులో ఉండాలన్నారు. ప్రైవేట్ బ్లడ్ బ్యాంకుల నిర్వాహకులు సరిగా బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తున్నదీ లేనిదీ రికార్డుల్ని సరిగా మెంటెయిన్ చేస్తున్నదీ లేనిది డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు(డీపీఎంలు) పర్యవేక్షించాలన్నారు. ఏడాదిలో ఎన్ని క్యాంపులు నిర్వహించారన్న సమాచారం ఉండాలనీ, సేకరించిన రక్తంలో 30 శాతం ప్రభుత్వానికివ్వాలని స్పష్టం చేశారు. బ్లడ్ బ్యాంకులు, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ల వివరాల కోసం డీఎంఈ, ఏపీవీవీపీ కమీ షనర్లకు లేఖలు రాయాలని ఏపీడీ డాక్టర్ కోటేశ్వరిని ఆదేశించారు. టీఐ ఎన్జీ వోల పనితీరు మెరుగు పడాలన్నారు.

CHANGE OF NAME

I, **TALASILA YAMINI SATYA** mother of **DHULIPALLA VENKATA SRI DHRUVIN RAM** (3 years 6 months minor son) (Old Name), R/o. D.No.4-20-38, 4th Lane, Navabharath Nagar, Ring Road, Guntur - 522006, Guntur District, Andhra Pradesh, have changed my son's name to **DHULIPALLA SRI DHRUVIN**. Hereafter my son name is known as **DHULIPALLA SRI DHRUVIN.**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు వారి సూచనల మేరకు యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని షేక్ మునాఫ్ గారు ది. **16-11-2009** తేదిన అతని కుమారుడు అయిన షేక్ మొతాలబ్ గారికి దస్తావేజు నెం: **3172/2009** రుగా దఖలు పరచినారని తదుపరి షేక్ ముతాలబ్ గారు ది:**27-01-2016**న అట్టి ఆస్తిని తన సోదరుడైన షేక్ అజ్ గర్ అలి గారికి దస్తావేజు నంబరు **436/2016**రుగా దఖలు పరచినారని అట్టి ఆస్తిని తనఖాగా ఉంచి నా క్లయింట్ కంపెనీలో లోన్ తీసుకొనుటకు ప్రయత్నిస్తున్నారని అట్టి ఆస్తిపై ఎవరికైనను ఎట్టి హక్కు భుక్తములు గాని,కోర్టు జప్తులు గాని మరే ఇతర లావాదేవీలు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులు లోపల ఈ దిగువ తెలిపిన చిరునామాకు లిఖిత పూర్వకముగా తెలియజేయగలరని యావన్మంది ప్రజానికానికి తెలియజేయటమైనది.

షెడ్యూలు: గుంటూరు డి., చేబ్రోలు సబ్ డి., వేజెండ్ల గ్రామ పరిధిలోని వేజెండ్ల గ్రామం డి. నెం: 508 / 1A, అసెస్ మెంట్ నెం: 796, డోర్ నెంబరు:4-63/7, యందు చ.గ.88-20లు స్థలము మరియు అందు నిర్మించిన ఆర్.సి.సి డాబా ఇంటికి **హద్దులు: తూర్పు:** వరద కాలువ అ.14-6లు, **దక్షిణం:** షేక్ కరిముల్లా స్థలము హద్దు, అ54-9లు, **పడమర:** నాలుగు అడుగుల బజారు హద్దు, అ14- 6లు, **ఉత్తరం:** పటాన్ అమీన్ గారి అమ్మిన స్థలం హద్దు, అ54-9లు.

సి. నరేంద్ర బాబు, అడ్వకేటు,
డోర్ నెం: 3-28-41/10,
నారాయణ జూనియర్ కాలేజీ ఎదురు, 4వలైను
బృందావన్ గార్డెన్స్, గుంటూరు,
సెల్: 92464 85115.

లింకు దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, సల్లచెరువు 0/1వ లైను, డోరు నెం.24-12-15రు కాపురస్తులు **రొక్కం విజయరావు** గారి భార్య **రొక్కం వరలక్ష్మి** (**సెల్: 8790908278**) అను నేను నా పేరిటకు రిజిష్టరు కాబడిన **విక్రయ దస్తావేజు నెం.8353/2006 నకు లింకు దస్తావేజు అయిన ద.నెం.2832/2004** ఒరిజినల్‌ను నా ఇంటి వద్ద నుండి పట్నంబజారు ఏరియాలోని జిరాక్సు సెంటర్‌కు ఫొటోస్టాట్ నిమిత్తం ఆటోలో వెళ్లుచుండగా పోయినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, శలపాడు గ్రామం, చేబ్రోలు మండలము, గుంటూరు జిల్లా

లఘు టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, శలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానమునకు చెందిన పనికి గాను రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ది.27-07-2023 నుండి ది.30-07-2023 వరకు టెండర్ షెడ్యూల్స్ కొరకు ధరఖాస్తులు స్వీకరించబడును. టెండరు షెడ్యూల్స్ కొరకు ది.31-07-2023 నుండి ది.01-08-2023 వరకు మా కార్యాలయము నందు సంప్రదించవలెను. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ గాని, నగదు చెల్లించిన రశీదుగాని జతపరచవలెను. పూర్తిచేసిన టెండర్లు ది.02-08-2023న ఉ॥గం॥12-00ల లోపు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం॥4-00లకు మా కార్యాలయము నందు సీలు వేసిన టెండర్లను కార్యనిర్వహణాధికారి గారిచే తెరువబడును.

వ.నెం.	పనివివరము	అంచనా విలువ రూ.	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలుఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1	సిమెంటు విగ్రహాలు ఏర్పాటు చేయుట	2,10,000/-	2,100/-	300/-	2 నెలలు

స్థలము : శలపాడు
తేది : 26-07-2023.
ఇట్లు
కార్యనిర్వహణాధికారి

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

సమాజాన్ని కదిలించేది కవిత్వమే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: సమాజానికి వికాసాన్ని, వినోదాన్ని, పరిజ్ఞానాన్ని అందిస్తూ సమాజంలో ఎదగటానికి కవిత్వమే తోడ్పడుతుందని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక అరండల్‌పేటలోని ఉమ్మడి గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి రాసిన 'మధు ఘంటికలు'అనే పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ గ్రంథాలయ అధికారిగా పని చేసి పదవీ విరమణ తదుపరి కవితలతో పాఠకుల మనసులను అలరించటం గొప్ప విషయమని కొనియాడారు. ఉత్తమ చదువరి కె.జగన్‌రెడ్డి, సీనియర్ సహాయకులు ఎం.సీతారామయ్య, కంపా శ్రీనివాస్, రాజేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో క్రైస్తవులకు భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: మణిపూర్‌లో మారణహోమం వెంటనే నిలువరించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని మణిపూర్‌లో క్రైస్తవులకు భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం తాడేపల్లి మంగళగిరి కార్పొరేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్ నుంచి తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షులు ఎం.జాన్ డగ్లస్, ప్రెసిడెంట్ ఎస్.జోసఫ్, సెక్రటరీ సిహెచ్ డేవిడ్ గాంధీ, బి.రవి ప్రకాష్, పి.సహదేవ్, కేకే రవికుమార్, రమేష్, కె.సుధాకర్, జె.ఐజయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి నాయకులు జగన్, కొట్టె కరుణాకర్ పాల్గొని జానపద పాటలు పాడి సంఘీభావం తెలిపారు. ఐద్వా మహిళా సంఘం నేతలు గిరిజ, ఉష పాల్గొన్నారు.

వీరుల ధైర్యసాహసాలకు ప్రతీక 'కార్గిల్ విజయ్ దివస్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: కార్గిల్ వీరుల ధైర్య సాహసాల ప్రతీక కార్గిల్ విజయ్ దివస్ అని హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌వీ రమణ అన్నారు. స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఆ కళాశాల ప్రిన్సిపల్ రమణ ఆధ్వర్యంలో 'కార్గిల్ విజయ్ దినోత్సవ' వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'కార్గిల్ యుద్ధ పూర్వాపరాలు...కార్గిల్ యుద్ధంలో భారతీయ సైన్యం గెలుపు వ్యూహం' అనే అంశంపై డాక్టర్ రమణ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల చిత్ర పటాలకు విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంబీఏ హెచ్‌ఓడీ వి.చక్ర వర్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కళ్యాణి, సీహెచ్.వైష్ణవి, ఎ.బాజీబాబు, సీహెచ్.వేదవతి, మణికంఠ, అనిత, అభిలాష్, ఎంబీఏ, ఎంబీఏ హస్పిటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మేడికొండూరు సర్పంచ్ పుట్టినరోజు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: స్థానిక బ్రాడీపేటలోని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ఆధ్వర్యంలో మేడికొండూరు గ్రామ సర్పంచ్ నాగమణి 32వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, గుంటూరు జిల్లా సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ముప్పాళ్ళ మనోహర్, పలువురు సర్పంచ్‌ల సమక్షంలో నాగమణి కేక్ కట్ చేశారు. ఆరుదల సాంబశివరావు, కృష్ణ మోహన్, మబ్బు శిరీష సుధాకర్, సీతారామరెడ్డి పాల్గొన్నారు.

గడువులోపు డోర్ టు డోర్ సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ఓటర్ల జాబితాకి సంబందించి డోర్ టు డోర్ సర్వేను బిఎల్వోలు నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం అదనపు కమిషనర్ పెద్ది రోజా కొత్తపేట మెడికల్ కాంప్లెక్స్ ప్రాంతంలో జరుగుతున్న డోర్ టు డోర్ ఓటర్ సర్వేని ప్రత్యక్షంగా పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సూపర్వైజరి అధికారులు రవికుమార్, హయాషావలి, పద్మ పాల్గొన్నారు.

ఓట్ల మార్పులు, చేరుల్లో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే.... చేర్పులు, తొలగింపులపై అప్రమత్తంగా ఉండాలి. బూత్ స్థాయిలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ సూచించారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో తాడికొండ నియోజకవర్గ సమన్వయకమిటీ సమావేశం జరిగింది. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కే శివరామయ్య, ఎస్ రామారావు, పీ రామచంద్రరావు, జీ మధుసూదనరావు పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల ఊరేగింపు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో బుధవారం పీర్ల ఊరేగింపు ఘనంగా జరిగింది. మండలంలో రొంపిచర్ల, విప్పర్ల, సంతగుడిపాడు, మునమాక, ఎడ్వర్డ్ పేట తదితర గ్రామాల్లో గల పీర్ల చావిడీల నుంచి పీర్లను గ్రామాల్లో కనక తప్పెట్లతో, సన్నాయి మేళాలతో ఊరేగించారు. మొహరం పండుగలో భాగంగా 7వ సరగత్ సందర్భంగా ఆయా గ్రామాల్లో గల పీర్ల చావిడీలలో గల పీర్లకు ప్రార్థనలు నిర్వహించి గ్రామాల్లో ఊరేగించారు.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. No.143/2022

పిటీషన్ :

Tirukolluru Naga Malleswari @ Tinnaluri Naga Malleswari ...Petitioner

ఎదిరి

Tinnaluri Rangaiah ...Respondent

To

Tinnaluri Rangaiah, S/o.Ramanjaneyulu, BC-D, Foundry work, C/o.Bullaiah, Door No.7-10, Turlapadu Village, Prathipadu Mandal, Guntur Dist.

పైనెంబరు పిటీషన్లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.17-8-2023వ తేదీకి వాయిదావేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీపరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది.17-8-2023

Ch.V. SATYANARAYANA
పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు/తెనాలి. సెల్: 8019787611

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్

విశాలాంధ్ర-తాడేపల్లి: కేఎల్ డీమ్డ్ యూనివర్సి టీలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను ఎన్‌సీసీ 22 ఆంధ్రా బెటాలి యన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. 1999లో భారత్‌లోకి అక్ర మంగా వస్తున్న చొరబాటుదారులకు వ్యతిరేకంగా జరిగింది. ఈ సందర్భంగా తెనాలి ఎన్‌సీసీ 22వ ఆంధ్రా బెటాలియన్ లెఫ్టినెంట్ వి.మౌనిక మాట్లాడుతూ కార్గిల్‌యుద్ధంలో పాకి స్తాన్‌పై భారతదేశం సాధించిన ఘన విజయానికి గుర్తుగా ప్రతి ఏడాది జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటామని అన్నారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్ధి సంక్షేమ విబాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమం తరావు, డీన్ సలహాదారులు డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ హబీబుల్లా ఖాన్, అడ్మిషన్ల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముఖ్, ఆచార్యులు డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అంతా సుభిక్షం

విశాలాంధ్ర-రెంటచింతల: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని గ్రామ సర్పంచ్ పూజల పుష్పవతి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరిలు పేర్కొన్నారు. బుధవారం రెంటచింతలలోని సచివాలయం-3లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల తలరాత మార్చాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులకు వంద శాతం న్యాయం చేకూరుతుందన్నారు. పెత్తందార్ల వ్యవస్థకు సమానంగా అన్ని రంగాల్లో పేదలు కూడా ఎదగాలన్న లక్ష్యంతో పాలనా వ్యవస్థలో సీఎం జగన్ సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మహిళలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు అనేక సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నారని ప్రభుత్వ మేలు మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, ఏరువ శౌర్రెడ్డి, బొంకూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రాలకు రూ.1186.49 కోట్ల రుణాలే లక్ష్యం

విశాలాంధ్ర-కారంపూడి: పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న డ్వాక్రా సభ్యులకు డిసెంబర్ నాటికి రూ 1186.49 కోట్లు సిసిఎల్ రుణాలు అందివ్వాలనే లక్ష్యంగా జిల్లా వెలుగు శాఖ పని చేస్తుందని బ్యాంక్ లింకేజి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హనుమానాయక్ తెలిపారు. బుధవారం స్దానిక వెలుగు కార్యాలయం నందు వారు మాట్లాడుతు జిల్లాలో ఇప్పటికే 221 కోట్ల సిసిఎల్ రుణాలు యిచ్చామని, కారంపూడి మండలంలో రూ 42.37 కోట్లు రుణాలు యివ్వాలసి ఉండగా యిప్పటికి 14 కోట్లు రుణాలు యిచ్చామన్నారు. మహిళాపారిశ్రామికవేత్త పథకం క్రింద జిల్లాలో 700 యూనిట్లు కొరకు రూ 35 కోట్లు కేటాయించామన్నారు. జిల్లాలో 38 యూనిట్లు యిచ్చామని, మండలంలో 25 యూనిట్లు లక్ష్యం ఉండగా 23 యూనిట్లు పరిశీలనలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఉన్న 34993 గ్రూపులకు రూ 4683.25 కోట్లు సున్నా వడ్డీ తాలుకు నగదును కాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. మండలంలో ఉన్న 1208 గ్రూపులకు రూ 172.02 కోట్లు వడ్డి నగదును జమ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి జిల్లా ఏజిఎం చిన్నబుల్లయ్య పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్లు మళ్లీ ప్రారంభిస్తాం: జీవీ

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రాబోతోందని, అప్పుడు అన్న క్యాంటీలను మళ్లీ ప్రారంభి స్తామని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని పల్నాడు బస్టాండ్ సెంటర్‌లో టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను ఆంజనేయులు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు తమ ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కక్షగట్టి మూసి వేయించి పేదల కడుపు కొడుతున్నారని అన్నారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ అరవింద బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, సింహాద్రి యాదవ్, కొట్టా కిరణ్ తోపాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నెలాఖరు నాటికి ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని రైతులు పీఎం కిసాన్ 14వ విడత నిధులు రైతులు ఖాతాల్లో జమ అవ్వాలంటే తప్పనిసరిగా పీఎం కిసాన్ ఈకేవైసీ ఈ నెలాఖరులోపు పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారిణి శాంతి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1422 మంది రైతులు ఈ పథకానికి అర్హులు అయి ఉండగా వీరందరూ పీఎం కిసాన్ ఈకేవైసీ తప్పనిసరిగా ఈ నెలాఖరులోపు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని రైతులకు ఆమె సూచించారు.

ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జ్‌గా రమేష్ మాదిగ

విశాలాంధ్ర-దుర్గి: మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జ్‌గా దుర్గికీ చెందిన కందుకూరు రమేష్ మాదిగ నియమితులయ్యారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో బుధవారం పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ జలదంగి నరసింహులు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ కనుమూరి కోటేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథి పల్నాడు జిల్లా సోషలిస్టు పార్టీ నాయకులు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఆగస్టు రెండవ వారంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మాచర్లలోని అన్ని మండలాలకు ఇన్‌ఛార్జ్‌లను నియ మించినట్లు తెలిపారు. వెల్దుర్తి ఇన్‌ఛార్జ్‌గా ఆదిరాల జక్రరయ్య మాదిగ, రెంటచిం తలకు ఎ వెంకయ్య మాదిగ, కారంపూడికి టీ రత్నకుమార్ మాదిగ నియమించారు.

మంత్రులను కలిసిన జీజీహెచ్ సూపరింటెండెంట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబులను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రులు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం, రోగులకు సేవలు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని వారు సూచించారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలోని ఆసుపత్రుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, అలాగే కొత్తగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసి కనీస సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారని గుంటూరు జీజీహెచ్‌ను రిఫరల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి మెడికల్ హెల్త్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు, డీఎంఈ నరసింహన్‌తో సమన్వయం చేసుకుని ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రణాళికలను సిద్ధం చేసుకుని మా దృష్టికి తీసుకొస్తే క్యాబినెట్‌లో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని వారు సూపరింటెండెంట్‌కు వివరించారు.

అక్రమాలు బయటపెట్టినందుకే అరెస్టులు

విశాలాంధ్ర-వినుకొండ: ఎటువంటి మైనింగ్ పర్మిషన్ రెవెన్యూ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్విస్తూ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు ఆయన నిర్మిస్తున్న ఆవుల ఫారం నిర్మాణానికి ఆ మట్టిని వేల వేల ట్రాక్టర్ల మట్టిని తరలించడన్ని తాము మీడియా ద్వారా బట్టబయలు చేశామని. తమపై తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించాడని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వెల్లటూరు రోడ్లో కొండ పోరంబోకు సర్వే నంబరు ఒకటిలో ప్రభుత్వ భూమిలో గత 18 మాసాలుగా వేలవేల ట్రాక్టర్లతో మట్టి తోలిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని. జీవీ ఆంజనేయులు. ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు పై తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవి మాట్లాడారు. ప్రభుత్వ వ్యవస్థలన్నీ సర్వనాశనం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి. తోడుగా వైసీపీ ఎమ్మెల్యేలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని దీనిపై టిడిపి. కేసులు పెట్టబోతున్నామని జీవి తెలిపారు. అలాగే ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు అక్రమ మట్టి మైనింగ్ చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు చూస్తూ ఊరుకున్నారని వారిపై కూడా తాము పిల్ వేయనున్నామని జీవి అన్నారు. అవినీతి అక్రమాలు బయటపెడుతున్నందుకే వైసీపీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు టిడిపి వారిపై కేసులు పెట్టిస్తున్నాడని. అలాగే గత ఏడాది ధాన్యం కొనలేదని ఎమ్మెల్యే బ్రహ్మా నాయుడుని ప్రశ్నించిన నరేంద్ర అనే రైతు పై తన పీఏ చేత కేసు పెట్టించాడని. అలాగే స్థానిక సురేష్ మహల్ రోడ్ లో ఆక్రమణల తొలగింపులో కొందరు స్టే తెచ్చుకున్నప్పటికీ దీన్ని దిక్కరించి న్యాయవాది సి హెచ్ ఈ ఎల్ ఎస్ మూర్తి పై కూడా ఎమ్మెల్యే కేసు పెట్టించాడని ఈ సందర్భంగా జీవి గుర్తు చేశారు. అక్రమ మట్టి తవ్వకాలను తాము బయట పెట్టేందుకే ఆ ప్రాంతానికి మీడియా వారితో వెళ్ళామని.. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ఫ్యాక్టరీ సమీపానికి గాని. ఆయన నిర్మించబోయే ఆవుల ఫారం వద్దకు తాము ఏ మాత్రం వెళ్లలేదని.. తాము ఫ్యాక్టరీలోకి వెళ్ళామని తమపై కేసులు పెట్టించాడని జీవి. బొల్లా బ్రహ్మనాయుడు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు. గడిపూడి విశ్వనాథం. వీరాంజనేయ రెడ్డి. గోవింద నాయక్.. వి. పేరయ్య. పి నాగేశ్వరరావు. గోరంట్ల హనుమంతరావు. పాల్గొన్నారు.

బ్రహ్మానాయుడి అవినీతిపై కరపత్రాలు

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి తెలుగుదేశం,జనసేన, బి.యస్.పి,సిపిఐ సిపిఐ లిబరేషన్ పార్టీ,కాంగ్రెస్, ఏపీ గిరిజన సంఘం, ఎంఆర్పిఎస్, మాల మహానాడు, బీసీ సంక్షేమ సంఘం, పి.డి.యం తదితర కుల ప్రజా సంఘాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశానికి జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా సమన్వయకర్త గోదా జాన్ పాల్ అధ్యక్షత వహించగా పై సంఘాల పార్టీల ప్రతినిధులు పాల్గొని మాట్లాడటం జరిగింది తదుపరి జేఏసీగా ఏర్పడి, పిటిషనర్ కీర్తి పాటి వెంకటేశ్వర్లు కు భద్రత నిమిత్తం ఈ జేఏసీ ఐ.జి ని కలవనున్నట్లు, రానున్న రోజుల్లో బొల్లా బ్రహ్మానాయుడు చేసిన నియోజకవర్గంలో అవినీతి అక్రమాలపై కరపత్రం వేయనున్నామని చెప్పారు. బీఎస్పీ రాష్ట్ర నాయకులు నేరెళ్ల రాజు, జనసేన పార్టీ నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పివి సురేష్, కాంగ్రెస్ నాయకులు ఆర్కే నాయుడు, సిపిఐ నాయకులు బుదాల శ్రీను, ఎంఆర్పిఎస్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, సిపిఎం లిబరేషన్ పార్టీ నాయకులు ఎం చిదంబరం (సీతయ్య) ఏపీ గిరిజన సంఘం నాయకులు కోటా నాయక్ ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాశం నాగమల్లేశ్వరరావు, పిడిఎం మస్తాన్వలి, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్ ,గౌరవ అధ్యక్షులు దార్ల ఎర్రయ్య, మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం, మాల మహానాడు మండల కార్యదర్శి పిడతల రాజా, పెనుమాల రమేష్, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు గేరపాటి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుకార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన కౌలు రైతులందరూ ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామినేని రామారావు అన్నారు. మండలంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కౌలు రైతు కార్డులు 949 మందికి మంజూరు చేశామని, ఇంకా ఎవరైనా ఆసక్తి గల రైతులు ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కౌలు రైతుదారులకు కూడా రైతు భరోసా పథకం వర్తిస్తుందన్నారు. పంటల బీమా, ఈ క్రాఫ్ బుకింగ్ కూడా కౌలు రైతులు ప్రభుత్వం ద్వారా లబ్ది పొందవచ్చని, కౌలు కార్డుదారులకు బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల వరకు పంట రుణాలు అందించే సదుపాయం కూడా ఉంటుందని తెలిపారు. మండల వ్యాప్తంగా 937 మంది పీఎం కిసాన్ లబ్దిదారులకు ఈకేవైసీ పెండింగులో ఉందని, వారిలో 71 మంది చనిపోయారని, అసలు జాడలేని వారు 396 మంది ఉన్నారని, వీరిలో పొలం లేని వారు 266 మంది, ఇతర కారణాల వల్ల 57 మంది, మిగిలిన 147 మంది ఈకేవైసీ పూర్తి చేసుకుంటే పీఎం కిసాన్ నిధులు లబ్ది పొందవచ్చని అన్నారు. రానున్న పంటల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం రైతులకు పొలం గట్లపై చల్లుకునేందుకు ఉచితంగా ఒక కిలో కందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. భరోసా కేంద్రాలలో రాయితీపై జనుము, జీలుగలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేడు ప్రధానమంత్రి మోదీ 14వ విడత పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు, లబ్దిదారుని ఖాతాలో రూ.2 వేలు జమవుతాయని తెలిపారు.

మంత్రి జోగి రమేష్‌ను తొలగించాలి

విశాలాంధ్ర- రొంపి చర్ల: మంత్రి జోగి రమేష్ ఒక సమా వేశంలో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గా లకు రాజ్యాంగం లేక పోతే సీఎం జగన్ రాశాడని, బీసీలకు రాజ్యాంగాన్ని రచిస్తున్నాడని భారత రాజ్యాంగాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఖండించారు. స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్‌లో రమేష్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి వెన్నెముకలాంటిదని, భారత దేశంలో జన్మించిన ప్రతి పౌరునికి హక్కులను కల్పించి పౌరుని నైతిక అభివృద్ధే ధ్యేయంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగం లేని కొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతూ ఉంటే మంత్రి జోగి రమేష్‌కు భారత రాజ్యాంగంపై కనీస అవగాహన లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బడుగు బలహీనుల కోసం రాజ్యాంగం రచించాడని మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం భారత రాజ్యాంగం పట్ల అవగాహన లేకుండా భారత రాజ్యాంగాన్ని కించ పరచే విధంగా మాట్లాడిన మంత్రి జోగి రమేష్‌ను సీఎం జగన్ తక్షణమే మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే వైసీపీ పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. మంత్రి జోగి రమేష్‌ను పదవి నుండి బర్తరఫ్ చేయకపోతే ఆ మాటలు ముఖ్యమంత్రి జగన్ మాట్లాడించారని ప్రజలు భావించాల్సి ఉంటుందన్నారు.

బస్సు యాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర- నరస రావుపేట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజ లను చైతన్య పరచేం దుకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 6వ తేదీ వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ దగ్గరనుండి ప్రారంభిస్తున్న బస్సు యాత్రను జయ ప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు, కార్మికులకు, మహిళలకు పల్నాడు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్సి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగిన పట్టణ సమితి సమావేశంలో రాంబాబు పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా కార్యవర్గం సభ్యులు ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ ఆధ్వర్యంలో బస్సు యాత్ర ప్రారంభమవతుందని, రక్షించు కుందాం.. రాష్ట్రాన్ని కాపాడుకుందాం.. అనే నినాదం తో జరిగే బస్సు యాత్రలో యువజన, విద్యార్థి, మహిళ, కార్మిక, కర్షక ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ ఆగస్టు 25న బస్సు యాత్ర గుంటూరు నుండి మధ్యాహ్నం రెండు గంటలకి నరసరావుపేట రానున్నదనని పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలకాలని అన్నారు. పార్టీ సభ్యులు యావన్మంది తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి కార్యదర్శి ఎస్ కే చిన్న జాను సైదా, ఆనంద్, నాగేశ్వరరావు, దాసు, కృష్ణ, మనోజ్, కార్తీక్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సమర్ధవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు ఫిరంగిపురం మండలంలోని సుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓపీ, ఎఫ్‌ఆర్ఎస్ అటెండెన్స్, అందుబాటులో ఉన్న డ్రగ్స్ వెరిఫై చేయడంతో పాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను రివ్యూ చేసి వివిధ కార్యక్రమాలలో 100శాతం లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఆసుపత్రి కాన్పులను పెంచాలని, ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహించి గ్రామీణ ప్రజలకు అన్ని రకాల ఆరోగ్య సేవలను అందించాలని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలలో రక్తహీనత కేసులు లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే కీటక జనిత వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలని, ఫ్రైడే, డ్రై డే ను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. కలుషిత నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ చర్యలు సమర్ధవంతంగా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ చుక్కా రత్న మన్‌మోహన్, డీపీఎంఓ తదితరులు పాల్గొన్నారు.

పనులు నిర్దేశిత సమయంలో పూర్తిచేయాలి

విశాలాంధ్ర-గుంటూరు: ప్రభుత్వం మంజూరు చేసిన అత్యంత ప్రతిష్టాత్మకమైన అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులందరూ క్షేత్రస్థాయి అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. కలక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, మంగళగిరి, పొన్నూరు శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణా రెడ్డి, కిలారి వెంకట రోశయ్య, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలసి మంగళగిరి, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అధికారులు పనిచేయడం ఒక ఎత్తు అయితే క్రింది సిబ్బందితో పనిచేయించడం వారి పనితనానికి గీటురాయి అన్నారు. సర్వీసులో క్రొత్తగా చేరినవారికి బాధ్యతలు తెలియజేసి పనిచేయించుకోవాలన్నారు. అనేక చట్టాలు, పౌరుల హక్కులు ఉంటాయని, కొంత మంది స్వార్ధ ప్రయోజనాల కోసం కోర్టులకు వెళ్ళి సంక్షేమ పథకాల అమలును అడ్డుకుంటున్నారన్నారు. ఏవో కారణాలు చెప్పి తప్పించుకోవడానికి లేదని, అదనంగా ఒక అడుగు ముందుకు వెళ్ళి కోర్టుకు వెళ్ళిన వారితో కో ఆర్డినేట్ చేసుకొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత పెద్దఎత్తున ఇన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చడం ఇదే మొదటిసారని అన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఎంటీఎంసీ పరిధిలో అదనపు సిబ్బందిని నియమించడానికి అనుమతి, తాడేపల్లి వద్ద బకింహామ్ కెనాల్‌కు పరిపాలన అనుమతులు, పెదవడ్లపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని మంత్రి ధర్మాన ప్రసాదరావును కోరారు. మంగళగిరి మండలంలోని కొప్పురావూరు కాలనీ, ఆంజనేయ కాలనీ, లక్ష్మీ నరసింహారావు కాలనీలలో ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఉన్నారని, ఇండివిద్యువల్‌గా దరఖాస్తు చేయడానికి ఆన్‌లైన్ ప్రాసెస్ కావడం లేదని సాంకేతిక సమస్యను పరిష్కరించాలని కోరారు. తాడేపల్లిలోని శ్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని, సర్వే పోస్టులు రెండు అదనంగా కేటాయించాలని కోరారు. దుగ్గిరాల మండలంలో 47 అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.50 కోట్ల నిధులు స్పెషల్ దెవలప్‌మెంట్ ఫండ్ కోరడం జరిగిందని, ఇందులో పంచాయితీ రాజ్ 41 పనులు, ఆర్‌డబ్ల్యూఎస్ పనులు 4, ఆర్ అండ్ బీ పనులు 2 ఉన్నాయన్నారు. డీఆర్వో కె.చంద్రశేఖర రావు, జెడ్పీ సీఈఓ మోహన్ రావు, డీఆర్‌డీఏ పీడీ హరిహర నాథ్, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డీపీఓ కేశవ రెడ్డి, సీపీఓ శేషశ్రీ, చేనేత జౌళి శాఖ అధికారిణి వనజ, డీఈఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో 'జన్ భాగీదారి'

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు మండలంలోని 75 త్యాళ్ళూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం "జన్ భాగీదారి"లో భాగంగా పాఠ శాల ప్రాముఖ్యతను, దానిలోని వివిధ అంశాలపై ప్రజలకు విద్యార్థులకు అవ గాహన కల్పించడానికి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు విద్యార్థులకు పద్యాల విభాగంలో పోటీలను నిర్వహించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ముఖ్యమైన యోగాను విద్యార్థులచే నిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బారావు, పీసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, వ్యయామ ఉపాధ్యాయులు అరుణశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దౌర్జన్యాలు, అక్రమ కేసులకు భయపడం



విశాలాంధ్ర-చిలకలూరిపేట: వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతల దౌర్జన్యాలు, అక్రమ కేసులకు భయపడేవారెవరూ లేరని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొని నిలబడ తారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులుపై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అవినీతి, దోపిడీపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ వనరులను దోచుకోవడం, భూకబ్జాలు, కిడ్నాప్‌లు, సెటిల్‌మెంట్లు, బెదిరింపులతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు రెచ్చిపోతున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ అరాచ కాలను టీడీపీ ఇకపై చూస్తూ ఊరుకోదని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా టీడీపీ భయపడదని ప్రత్తిపాటి తెలిపారు.

నెలాఖరు వరకు ఈకేవైసీకి అవకాశం

విశాలాంధ్ర-దుర్గి: రైతులు పీఎం కిసాన్ పథకం పొందాలంటే ఈ నెల ఆఖరి లోపు రైతు భరోసా కేంద్రంలో ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి కోరారు. గ్రామాల వారీగా ఇంకా ఈకేవైసీ చేయించుకోని వారి వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. అడిగోప్పల-155, ఆత్మకూరు-88, ధర్మవరం-36, దుర్గి-175, కోలగుట్ల-39, ముటుకూరు-48, ఓబులేశునిపల్లె-83, పోలేపల్లి-57, నిదానంపాడు-18 మంది మొత్తం-711 మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని, వారందరూ ఈనెల 31లోపు చేయించుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం రూ.6 వేలు అందించబడు తుందని, రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

గుండెపోటుతో వంకాయలపాడు హెచ్‌ఎం మృతి

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని వంకాయల పాడు గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పెనుమాక శ్రీనివాసరావు(55) బుధవారం ఉదయం 11.30 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. 1995లో ఎస్ఏగా ఉపాధ్యాయుడిగా చేరిన ఆయన నూతక్కి హైస్కూల్లో హెచ్‌ఎంగా, మంగళగిరిలో ఎంఈవోగా చేశారు. నెల రోజుల కిందట వేల్పూరు జెడ్పీ హైస్కూల్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆయనకు భార్య సుజాత, కుమారుడు మనోజ్, కుమార్తె ఉన్నారు. వారు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. కాగా పెనుమాక మృతి యడ్లపాడు విద్యా రంగంలో విషాదాన్ని నింపింది.

ప్రశాంతంగా మొహరం

విశాలాంధ్ర-యడ్లపాడు: యడ్లపాడు మండలం కొండ వీడు గ్రామాన్ని ఎస్ఐ పి.సురేష్ బుధవారం సంద ర్శించారు. మొహర్రం పండ గను ప్రశాంతంగా నిర్వహిం చుకోవాలని గ్రామపెద్దలకు సూచించారు. మొహర్రం పండుగ ఉత్సవా లకు బందోబస్తు నిర్వహణపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. సచివాలయం వద్దకు గ్రామపెద్దల్ని పిలిపించి మాట్లాడారు. చిన్న చిన్న తగాదాలతో క్షణికావేశానికిలోనై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. వేడుకల్లో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మొహర్రం పండుగను ప్రశాతంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ మొహమ్మద్ యూనీస్, ఎంపీపీ-2 బాపనపల్లి శ్రీనివాసరావు, వై వెంకట్రావు, షేక్ జాకీర్, ముజావర్ బాజీ, దేగల వెంకటేశ్వర్లు, ముజావర్ శిలార్, ముజావర్ సలాం, మాజీ ఎంపీటీసీ కట్టా ప్రసాద్ ఉన్నారు.

జగనన్న సురక్షలో ధ్రువపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-యడ్లపాడు: యడ్లపాడు మండలం వంకా యలపాడు గ్రామ సచివా లయం వద్ద బుధవారం జగ నన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి నరసింహ రాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీడీవో వై.హనుమారెడ్డి, ఈవోపీఆర్డీ బి.వరూధిని, ఆర్ఐ ఎం.చక్రవర్తి, వైస్ ఎంపీపీ షేక్ నాజులా, మండల సచివాలయ కన్వీనర్ రాచమంటి చింతారావు ప్రభుత్వ పథకాలు, వలంటీర్ వ్యవస్థ అందిస్తున్న సేవలపై ప్రసంగించారు. అనంతరం వివిధ పౌరసేవలకు సంబంధించిన సర్టిఫికెట్లను అతిథులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బింజు బొల్లయ్య, పంచాయతీ కార్యదర్శి కె.సాంబశివరావు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వీఆర్వో కోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ ఖాదర్‌బాష, బి.సాంబశివరావు, పల్లపు రవి, అంకమ్మరావు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రజిత్ యాదవ్ అన్నారు. మండలంలోని స్థానిక జడ్పీ పాఠశాలలో ఎస్టీయూ మండల కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, ఉన్నతాధికారులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం మండల కమిటీ తరుపున ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రజిత్ యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు బిళ్ళా రాజా రమేష్, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, ఉపాధ్యాయులు రవి, నిర్మల, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భారత సైనికుల శౌర్యానికి ప్రతీక 'విజయ్ దివస్'

విశాలాంధ్ర-రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో కన్నెగంటి హనుమంతు సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై సమీర్ భాష, సంఘం అధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు పాల్గొనగా వెంకటేశ్వర స్వామి మాన్యంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఓరుగంటి మారుతి శర్మ ఆధ్వర్యంలో జరిగిన విజయ్ దివస్ వేడుక కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కార్గిల్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులర్పించారు. ఏఎస్ఐ హనుమంతరావు, విజయ సారథి, చెన్నయ్య, నాళం బాబు, హెచ్‌ఎం కె.నాగేశ్వరరావు, ఎం.చిన్నమ్మ, ఎంపీ పుల్లారావు, బి.భీముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటయ్య జయంతి

విశాలాంధ్ర-చెరుకుపల్లి: చేనేత రంగానికి ప్రగడ కోటయ్య చేసిన సేవలు ఎనలేనివని ఆరుంబాక చేనేత సహకార సంఘం అధ్యక్షులు దివి రాంబాబు అన్నారు బుధవారం కోటయ్య జయంతిని పురస్కరించుకుని సంఘ భవనంలో సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా నిడుబ్రోలు లో జన్మించిన కోటయ్య టెక్స్టైల్ విద్యాభ్యాసం పూర్తి చేసి అప్పటి ఉమ్మడి తమిళనాడులో చేనేత శాఖలో ఉద్యోగాన్ని సంపాదించారన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాలు సందర్శించి చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చేనేత రంగంలో ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు అయ్యానన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ అనంతరం రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో సహకార సంఘాలు ఏర్పాటు చేసి కార్మికులకు మెరుగైన జీవితం ఇచ్చేందుకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన కృషి ఫలితంగానే చేనేత రంగంలో ఎన్నో కొత్త ఆవిష్కరణలు ఏర్పాటు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ సభ్యులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో బాపట్ల ఫస్ట్

విశాలాంధ్ర-బాపట్ల: జగనన్న సురక్ష కార్యక్రమాలలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గృహ నిర్మాణాలు, గడపగడపకు మన ప్రభుత్వం, నాడు-నేడు పనులు, జగనన్న సురక్ష, భూముల రీ సర్వే పనులపై కలెక్టరేట్ నుంచి బుధవారం వీక్షణ సమావేశం ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాలలో భాగంగా బాపట్ల జిల్లాలో నాలుగు లక్షల సర్టిఫికెట్లను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ఏపీ సేవా పోర్టల్ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలందించడంలోనూ జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేసిందని, మంచి ఫలితాలు లభించాయన్నారు. సర్టిఫికెట్ల జారీపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా యంత్రాంగానికి ముఖ్యంగా వాలంటీర్లకు ప్రత్యేకంగా ప్రశంసలు అందాయని చెప్పారు. అన్ని మండలాలలోని వాలంటీర్లను అధికారులు ప్రశంసించాలన్నారు.జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. పక్కా గృహాల నిర్మాణాలలో రేపల్లె డివిజన్ పరిధిలోని మండలాలన్నీ పురోగతి తక్కువగా ఉన్నాయని చెప్పారు. గడిచిన రెండు వారాలలో సరిగా పని చేయకపోవడంతో వేమూరు, బాపట్ల గృహ నిర్మాణ శాఖ డి.ఇ.లకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలన్నారు. అలాగే చుండూరు ఎంపీడీవోకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలన్నారు. చుండూరు మండలంలోని గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసిల్దార్ ఎంపీడీవోలు కలెక్టర్ అనుమతి లేకుండా సెలవులు పెట్టరాదని స్పష్టం చేశారు. బుధ, గురువారాలలో ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆగస్టు 15వ తేదీలోగా నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.నాడు-నేడు పాఠశాలల అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల క్రితమే రూ.31 కోట్ల నిధులు జిల్లాకు విడుదలయ్యాయన్నారు. 66.73శాతం పనులు జరగడంపై కలెక్టర్ ఆరా తీశారు. డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా అరికట్టాలన్నారు. 10 రోజులలో బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. ఈనెల 28వ తేదీన చేపట్టిన గ్రీన్ బాపట్ల కార్యక్రమంతో రెండు లక్షల మొక్కలను జిల్లాలో నాటాలన్నారు. అలాగే 75 వేల కూరగాయల విత్తనాలను పంపిణీ చేస్తామని వివరించారు. ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేస్తామన్నారు. కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులు పెరగాలని, కూలీలకు అధికంగా ఉపాధి కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో 320 గ్రామ సచివాలయాల పరిధిలో పనులు ప్రారంభమయ్యాయన్నారు. 177 సచివాలయాల పరిధిలో పనులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. భూముల రీ సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వే చేసిన భూములలో హద్దురాళ్ళు వేయడం కోసం ప్రభుత్వం రూ.20 లక్షల నిధులను జిల్లాకు విడుదల చేసిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిని కె.లక్ష్మీశివజ్యోతి, ఆర్డీవోలు జి రవీందర్, పి సరోజిని, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండలాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

సీసీఆర్సీపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-వేటపాలెం: ఈ-క్రాప్ నమోదు సి .సి ఆర్. సి.కార్డులపై మండల తాసిల్దార్ అశోక్ వర్ధన్, మండల వ్యవసాయాధికారి కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఖరీఫ్-2023కు సంబంధించి ఈ-క్రాప్ నమోదులో అందుబాటులోకి తీసుకువచ్చిన జి.ఈ.ఓ. కోఆర్డినేట్ ఆప్షన్, ఇతర మార్పుల వివరాలు వివరించారు. మండలంలోని ప్రతి రైతుకు సి.సి.ఆర్ సి కార్డులు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. రైతులు వివిధ పంటల గురించి పరిస్థితుల దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తల పై వివరించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా పంట నష్టం జరిగితే క్షుణ్ణంగా పరిశీలించి రిపోర్ట్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సచివాలయ వీఆర్వోలు, వీఏఏలు పాల్గొన్నారు.

లింగ ఆకర్షక బుట్టలతో పురుగుల నివారణ

విశాలాంధ్ర-చీరాలరూరల్: మండలంలోని కావూరివారి పాలెం పంచాయితీలో జిల్లా డిప్యూటీ వ్యవసాయ అధికారిణి విజయనిర్మల సారధ్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ల బృందం కావూరివారిపాలెం రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల వారు మాట్లాడుతూ కావూరివారి పాలెం గ్రామమును దత్తత తీసుకుంటున్నామని తెలిపారు. నెలలో రెండుసార్లు రైతులతో సమావేశం పెట్టి వ్యవసాయం గురించి వివరించి, పంటలను పరిశీలించి, సస్య రక్షణ గురించి తెలియజేస్తామని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. పొలాల్లో పురుగు నివారణకు లింగ ఆకర్షక బుట్టలు పెట్టే విధానాన్ని చూపించారు. వీటివల్ల రైతులకు పురుగుమందుల వాడకం తగ్గి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సురేఖ దేవి, ఓబయ్య, బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, ప్రొఫెసర్లు, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఆర్ బీకే అధికారి ఎమిలియా, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కే మానవ మనుగడకు జీవనాధారం

విశాలాంధ్ర-బల్లికురవ: మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, ఆ మొక్కే రేపటి భావి తరాలకు జీవనాధారం అని జిల్లా రైతు అధ్యక్షులు చింతల పేరయ్య అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 28వ తేదీన గ్రీన్ బాపట్ల కార్యక్రమంపై బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పేరయ్య మాట్లాడుతూ గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 9 వేల మొక్కలు ఒక్కొక్క గ్రామంలో సుమారు 400 మొక్కలు నాటే విధంగా సర్పంచులు అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాల వద్ద,ప్రభుత్వ స్థలాలలో,చెరువు కట్టలపై,కుంటల వద్ద మొక్కలు నాటాలన్నారు.ప్రకృతి ప్రకోపిస్తే విలయం ఏ రూపంలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని మానవ మనుగడపై ప్రభావం చూపకుండా ఉండాలంటే,ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యతలు స్వీకరించాలి అన్నారు.ఎంపీడీవో మాట్లాడుతూ ప్రకృతి అందమైన నిలయాలను మానవ స్వార్థ ప్రయోజనాల కోసం ఆ ప్రకృతిని నాశనం చేస్తున్న అందువల్లనే అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని,ఇకనైనా మొక్కల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు.తాసిల్దార్ రవిబాబు మాట్లాడుతూ ప్రాణకోటికి జీవనాధారం అయిన మొక్కలను ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కోడలు వరకు ర్యాలీ నిర్వహించరు.ఈ ర్యాలీలో వివిధ శాఖల అధికారులు సర్పంచులు నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్యకు ఘన నివాళులు

విశాలాంధ్ర-చీరాల: చేనేతల అభివృద్ధికి నిరంతరం కృషి చేసి చేనేత సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికైన మహనీయుడు ప్రగడ కోటయ్య అని ఇటువంటి మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యతని పలువురు రాజకీయ పార్టీల నాయకులు అన్నారు.ప్రజాబంధు ప్రగడ కోటయ్య 109వ జయంతి సందర్భంగా చీరాలలోని పలు రాజకీయ పార్టీల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ మనుగడ కోసం ప్రగడ కోటయ్య ఉద్యమాలు చేసారని అన్నారు.చీరాల,పేరాల,మంగళగిరి, రేపల్లె వంటి ప్రాంతాలలో చేనేత పారిశ్రామిక, సహకార సంఘాలను స్థాపించారని అన్నారు.ప్రగడ కోటయ్య విగ్రహానికి నివాళులర్పించిన వారిలో చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి,ఎమ్మెల్సీ పోతుల సునీత,చీరాల వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్,దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర,టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్యచీరాల మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంబరాల్లో పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర-చీరాల రూరల్ : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించి వారిని ఆయా నియోజక వర్గాల్లో పోటీ చేసి గెలుపొందే దిశగా సమాయత్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా చీరాల నియోజకవర్గంపై మంగళగిరిలోని తెలుగు దేశం రాష్ట్ర కార్యాలయంలో బుధవారం చీరాల నియోజకవర్గంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం చీరాల టీడీపీ అభ్యర్థిగా ప్రస్తుత ఇంఛార్జి ఎంఎం కొండయ్యను ఖరారు చేసినట్లు తెలిసింది. దీనితో జోరు వానలోనూ తెదేపా కార్యకర్తలు, అభిమానులు కొండయ్యను అభినందించారు. అనంతరం గడియరస్తంభం కూడలి వద్ద మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ యుద్ధ వీరులకు ఘన నివాళులు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మాజీ సైనిక సంక్షేమ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాంధ్ర మాట్లాడుతూ 1999వ జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఆర్మీ దాడులు చేసి కొంత భూబాగాన్ని ఆక్రమించుకున్న నేపథ్యంలో భారత సైనికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాకిస్తాన్ సైనికులను, వారికి సహకరిస్తున్న ఉగ్రవాదులను వీరోచితంగా ఎదుర్కొవటమే కాకుండా వేలమంది పాకిస్తానీయులను హతమార్చి ఆక్రమణకు గురైన భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని మువ్వన్నెల జెండాను ఎగురవేశారన్నారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం సెక్రెటరీ తోట దుర్గా రావు, వైస్ ప్రెసిడెంట్ హృదయ రాజు, కోశాధికారి పువ్వాడ యల్లమంద, అసోసియేషన్ పెద్దలు సుంకర శేషగిరరావు, అల్లా ఉద్దీన్, పుట్టా ఆదిశేషరెడ్డి, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధికి స్ఫూర్తి పథకం తోడ్పాటు

విశాలాంధ్ర-నిజాంపట్నం: మత్స్యకార కుటుంబాల ఆర్థికాభివృద్ధికి స్ఫూర్తి పథకం ఎంతగానో తోడ్పడుతుందని సూక్ష్మస్థూల, మధ్యతరహా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.ఎల్ ఎస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన స్ఫూర్తి పథకం లబ్ధిదారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.ఈ స్ఫూర్తి పథకాన్ని మత్స్యకారుల కుటుంబాలు ఉపయోగించుకొని ఎండు చేపలను మరింత నాణ్యమైన పద్ధతిలో తయారు చేసి ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.సెర్ప్ జీవనోపాదుల డైరెక్టర్ సరళ మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక వేతలుగా ఎదగడానికి ఈ స్ఫూర్తి పథకం ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు.మత్స్యశాఖ జేడీ పి. సురేష్ మాట్లాడుతూ వర్ష భావ పరిస్థితుల వలన ఇబ్బందులు పడుతున్న మత్స్యకార కుటుంబాలు ఈ పద్ధతుల ద్వారా ఎండు చేపలను సులభమైన పద్ధతిలో ప్రాసెసింగ్ చేయవచ్చని తెలిపారు.డీఆర్డీఏ పీడీ బి.అర్జున్ రావు మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలు ఈ స్ఫూర్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నెహ్రూబాబు, ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి, డీపీఎం లక్ష్మణాచారి, ఏరియా కోఆర్డినేటర్ రమాదేవి, ఏపీఎం కృపాసాగర్, డీఆర్డీఏ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమర్థంగా ఇంటింటి ఓటర్ల సవరణ సర్వే

విశాలాంధ్ర-బాపట్ల: ఇంటింట ఓటర్ల జాబితా సవరణపై చేపట్టిన సర్వే సమర్థంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా చెప్పారు. ఓటర్ల సంక్షిప్త సవరణ జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింట సర్వేలో భాగంగా జిల్లాలో 5.12 లక్షల గృహాలను సర్వే చేస్తామని తెలిపారు. గడిచిన 5 రోజుల్లో 35 వేల 278 ఇళ్ల సర్వే చేశామన్నారు. 81 వేల 76 ఓట్లను సర్వే చేసినట్లు వివరించారు. జాబితాలో ఓట్ల సవరణకోసం 2,357 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఓట్ల చేర్పుల కొరకు 727 దరఖాస్తులు రాగా జాబితా నుంచి 384 ఓట్లను తొలగించేవిగా గుర్తించామన్నారు. సర్వే ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియలో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదు, పరిశీలనపై ఎదురైన సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. ఓట్ల సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. రాజకీయ పార్టీల నుంచి ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ కె.లక్ష్మీశివజ్యోతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, బీజేపీ నాయకులు రామకృష్ణ, వైసీపీ నాయకులు ఐ.మాల్యాద్రి, టీడీపీ నాయకులు జి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పి.మహబూబ్ ఖాన్(రాజేష్) తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర-రేపల్లె: తెలుగుదేశం పార్టీతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. మం డలంలోని మైనేనివారి పాలెంకు చెందిన జంపని గంగాధర్, వుయ్యూరు బ్రహ్మం ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.జాతీయ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. చాట్రాగడ్డ గ్రామం నుంచి చింతం సాంబయ్య, పడమటి నాగరాజు, జరుగు ఏడుకొండలు, జరుగు పవన్‌లు పార్టీలో చేరినట్లు చెప్పారు.

టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా కొక్కిలిగడ్డ

విశాలాంధ్ర-రేపల్లె: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కమిటీ లో కార్యనిర్వాహక కార్యదర్శిగా రేపల్లె కు చెందిన కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు ను నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు లంకెవానిదిబ్బ గ్రామ సర్పంచ్ గా 15 ఏళ్లు పనిచేశారు. రేపల్లె మండల టీడీపీ అధ్యక్షుడుగా 10 ఏళ్ల నుండి పనిచేస్తున్నారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తికి ఈ పదవి రావడం నియోజకవర్గంలో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రేపల్లె ఎమ్మెల్యే అనగానే సత్యప్రసాద్ చొరవతో ఈ పదవి దక్కటంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న సురక్షలో సర్టిఫికెట్‌ల పంపిణీ

విశాలాంధ్ర-రేపల్లె: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మల్లికార్జునరావు చెప్పారు. బుధవారం మండలంలోని వడ్డీవారిపాలెం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 600 మంది ప్రజలకు ఉచితంగా వివిధ రకాల పత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైసిపి రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, నిర్ణయించిన తేదీలో అధికారుల సమక్షంలో అర్హత కలిగిన వారికి పత్రాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కు ఫోన్ నెంబరు అనుసంధానం, సిసిఆర్‌సి కార్డులు వంటి 11 రకాల సేవలు ఎటువంటి రుసుమూ లేకుండా ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డీ సునీత ఈవోపీఆర్డి మల్లికార్జునరావు మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల వైసీపీ నేతలకు మీడియాపై అక్కసు

విశాలాంధ్ర-బాపట్ల: అధికార పార్టీ వైసీపీ బాపట్ల నేతలు స్థానిక మీడియాపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. వైసీపీ పార్టీ తరుపున జరిగే ఏ కార్యక్రమాలకు కూడా సమాచారం ఇవ్వకుండా వాట్సఫ్ గ్రూప్‌ల్లో పోస్టు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు.కొంతమంది తప్పని పరిస్థితుల్లో హాజరుకావాల్సి వస్తుంది. వైసీపీ ప్రభుత్వం సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న స్థానికంగా ఉన్న వైసీపీ నేతలు మాత్రం ఆయా కార్యక్రమాలను ప్రజలకు తెలిపే మీడియాకు మాత్రం సమాచారం ఇవ్వటం లేదు. ఎమ్మెల్యే కోన రఘుపతికి మీడియా మిత్రులు ఎన్నిసార్లు చెప్పిన ఆయన సైతం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇటీవల ఓ ప్రవేటు హోటల్లో జిల్లా స్థాయి పార్టీ ఇంచార్జీలు, ఎమ్మెల్యేలు, ఐప్యాక్ టీంతో జరిగిన సమావేశంలో సైతం ఇదే విషయాన్ని తెలిపినప్పటికి చీమకుట్టినట్లు కూడా లేనట్లు ప్రవర్తిస్తున్నారు. తాము మీడియాకు సమాచారం ఇవ్వలేకపోతున్నాం అనే ఎమ్మెల్యే కోన రఘుపతి సైతం అదే సమావేశంలో వివరణ ఇచ్చుకున్నప్పటికి తరువాత కూడా దిద్దుబాటు చర్యలు ఏమాత్రం లేదు. ఐప్యాక్ టీం మరోసారి జరగకుండా చూస్తామని తెలిపినప్పటికి వారిలో కూడా చలనం లేదు. దీనిపై పార్టీ అదిష్టానం పునరాలోచించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది.

బాపట్ల ఫోటోగ్రాఫర్‌కు అంతర్జాతీయస్థాయిలో బంగారు పతకం

విశాలాంధ్ర-బాపట్ల: వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ ఆధ్వర్యంలో షట్టర్ బగ్స్ క్రియేటివ్ ఫోరమ్ యూఎస్‌పీసీ అమెరికి సంయుక్తంగా నిర్వహించిన వైల్డ్ లైఫ్ త్రీ కంట్రీ ఇంటర్నేషనల్ సర్క్యూట్ బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ పి.వి .యస్ నాగరాజుకు బంగారు పతకం లభించింది. అదేవిధంగా మణికర్ణిక ఆర్ట్ గ్యాలరీ ఝాన్సీ ఉతరప్రదేశ్ డ్రీం పెయింట్ బ్రష్ కలకత్తా వెస్ట్ బెంగాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో నాగరాజు కు 2 బంగారు పతకాలు, లభించాయి. ఈ సందర్భంగా బాపట్ల ఫోటోగ్రాఫర్స్ నాగరాజుకు అభినందనలు తెలిపారు.

వీడని వర్షం...ప్రజలు అవస్థలు

విశాలాంధ్ర-నిజాంపట్నం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో గత నాలుగు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని విధులు, రోడ్లు, ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి.దీంతో వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పంట పొలాలలో వర్షపు నీరు నిలవడంతో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం కావటంతో గ్రామాలలో రైతులు తమ పొలాల్లో వేసిన నారుమడులు నీట మునగడంతో నారుమడులు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.నిజాంపట్నం మండలంలో బుధవారం 35.6 మీ.మీ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.అధికారులు జారీ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో నిజాంపట్నం హార్బర్ లో బోటులు అన్ని బొడ్డుకు చేరాయి. సముద్ర తీరంలో గంటకు 45 -65 కిలోమీటర్ల వేగంతో తీవ్రమైన గాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని దీంతో మత్స్యకారులు ఎవరు సముద్రంలో వేటకు వెళ్లరాదని, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండి తమ బోటులను, వలలను సురక్షితమైన ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలని ఎఫ్డీవో పి.సాయి సందీప్ తెలియజేశారు.

మొక్కలతోనే మానవ మనుగడ

విశాలాంధ్ర-కర్లపాలెం: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని డీపీవో దాసరి రాంబాబు తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యములో కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశాల మేరకు డీఆర్డీఏ పీడీ అర్జునరావు సూచనలతో మహిళా సంఘాలకు గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో 2 లక్షల మొక్కల నాటటంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీపీవో రాంబాబు, తహశీల్దారు కేశవనారాయణ, ఈవోపీఆర్డీ ఎ.ఎలిషాబాబు పాల్గొని మొక్కల ఆవశ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్లను గ్రీన్ బాపట్ల తీర్చిదిద్దాలని హరిత బాపట్లగా రాష్ట్రములో ప్రత్యేక జిల్లాగా గుర్తింపు పొందాలనే ఉద్దేశముతో ఈ నెల 28వ తేదీన 2 లక్షల మొక్కలు నాటే కార్యక్రమము తలపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు భాగస్వామ్యం ఎంతైనా అవసరముందని వివరించారు. ప్రతి గ్రామంలో మొక్కలు నాటి హరిత బాపట్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రకృతిని పర్యావరణ పరిరక్షణను భాద్యతగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్రాలో స్వచ్ఛ బాపట్లగా గుర్తింపు కోసం మహిళా సంఘాలు భాగస్వాములు కావాలని కోరారు. అనతరం కర్లపాలెం సచివాలయం సిబ్బంది, ఎన్ఆర్జీఎస్ సిబ్బంది, ఐసీడీఎస్ శాఖల సమన్వయంతో గ్రీన్ బాపట్లపై అవగాహన ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎం శ్రీనివాసులు రెడ్డి, కర్లపాలెం కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, ఎన్ఆర్జీఎస్ ఏపీవో సుందరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి, సీసీలు ఎస్ .పూర్ణచంద్రరావు, కే.శివకోటేశ్వరరావు, లక్ష్మి సోమేశ్వరి, అకౌంటెంట్ లక్ష్మి వి.ఓ.ఏ లు మార్తమ్మ,మంజుల,శివపార్వతి పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకే ఎమ్మెల్యే కోనపై ఆరోపణలు

విశాలాంధ్ర-బాపట్ల : బాపట్ల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీలు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు ఎమ్మెల్యే కోన రఘుపతిపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నాయకులు తెలిపారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు వడ్డిముక్కల డేవిడ్ మాట్లాడుతూ బాపట్లను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లా కేంద్రానికి తగ్గట్టు అభివృద్ధి చేస్తుంటే కడుపు మంటతో ప్రతిపక్ష పార్టీలు మాట్లాడుతున్నారన్నారు. కోనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చినపోతుల హరిబాబు, పార్టీ నాయకులు కొక్కిలిగడ్డ చెంచయ్య, జోగిరాజా, చల్లా రామయ్య, కేద్రిన్, అడే చందు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-పర్చూరు: ఉపాధ్యాయులు బోధనా విధానంపై నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పర్చూరు డివిజన్ ఉప విద్యాధికారి(డీవైఈఓ) ఆర్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వైఆర్ హైస్కూల్‌లో బుధవారం డివిజన్ పరిధిలోని ప్రాథమిక, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు బోధన పద్ధతులపై శిక్షణా కార్యక్రమం జరిగింది. మండల విద్యాధికారి-2 పి.వెంకటరామయ్య మాట్లాడుతూ విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బోధన పద్ధతులను అవలంబించాలని, శిక్షణలో తెలిపిన అంశాలను విధిగా విద్యార్థులకు నేర్పించాలని తెలిపారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్‌లుగా సుబ్బారావు, పురుషోత్తం వ్యవహరించారు. శిక్షణలో ప్రధానోపాధ్యాయులు ఈదర రాజశేఖర్, జి వసుంధరదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాఖ కవితల పోటీల్లో చందలూరి కవితకు ఉత్తమ బహుమతి

విశాలాంధ్ర-అద్దంకి: విశాఖపట్నంలో ఇటీవల సాహితీ స్రవంతి సభ్యులు నూనె శ్రీనివాసరావు వర్ధంతి సందర్భముగా రాష్ట్ర స్థాయిలో వివిధ సామాజిక అంశాలకు సంబందించి నిర్వహించిన కవితల పోటీలలో అద్దంకి పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు చందలూరి నారాయణరావు వ్రాసిన చెట్టు కళేబరంపై డబ్బు లుకలుకలు అనే కవితకు ఉత్తమ బహుమతి ఇవ్వడం జరిగింది.గతంలో ఈయన వ్రాసిన రెండు కవితా సంకలనాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం జరిగింది. నారాయణరావు వ్రాసిన 857 కవితలు వివిధ పత్రికలలో అచ్చుకావడం విశేషం.వచ్చే వారంలో విశాఖపట్నంలో జరిగే సభలో చందలూరికి నగదు బహుమతితో పాటు సత్కారం ఉంటుందని సాహితీ స్రవంతి బాధ్యులు రామారావు తెలిపారు.ఈసందర్భముగా కవి చందలూరిని బుధవారం అద్దంకిలో జరిగిన కార్యక్రమంలో సాహితీ స్రవంతి తరపున అన్నమనేని వెంకట్రావు,గాడేపల్లి దివాకరదత్తు, ఆర్వి,రాఘవరావు, డివిఎం సత్యన్నారాయణ, పీసీహెచ్ కోటయ్య,మిట్టా కామేశ్వరశర్మ, ఇలపావులూరి శేషతల్పసాయి, వెలసిరి కపర్ది అభినందనలు తెలిపారు.